# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




సంచిక : 318 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధశారం | 1-1-2025 | వెల : .రూ. 5.00


## 4న తెలంగాణ కేబినేట్ భేటీ

### రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ

- భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం పై చర్చకు అవకాశం
- సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా:రేవంత్‌రెడ్డి
- యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం
- సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ






**హైదరాబాద్,**
తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే -మిగతా 2 లో



## దల్లేవాల్‌కు వైద్య సాయం

### మరింత గడువు కోరిన పంజాబ్ ప్రభుత్వం
### జనవరి 2కు విచారణ వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,**
రైతుల డిమాండ్ల సాధనకై రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 36 రోజులుగా అమరణ నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండటం తో తగిన వైద్య సహాయం అందించాలని -మిగతా 2 లో



## ఇక చరిత్రలోకి జారుకున్న 2024

- కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం
- నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు
- తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం

**న్యూఢిల్లీ,31, డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధం అవుతోంది. అయితే మనకంటే ముందే -మిగతా 2 లో

## ప్రజా పాలనలో అంతా మంచే చేస్తున్నాం



- నల్లగొండ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష
- ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్‌తో 4 లక్షల ఎకరాలకు నీరు
- దశాబ్దాల కలను నెరవేర్చడంలో అశ్రద్ధ వద్దు
- అధికారులకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,31, డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత -మిగతా 2 లో



## ఫార్ములా-ఈ రేసు కేసులో మిగిసిన విచారణ

### తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
### మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

**హైదరాబాద్,**
ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. -మిగతా 2 లో



## సీఎంతో చర్చల్లో రహస్యమేమి లేదు

- అంతా బహిరంగంగానే సినీ ప్రముఖుల భేటీ
- కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్‌రాజ్ ఆవేదన

**హైదరాబాద్,31, డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. సిఎం రేవంత్‌తో జరిగిన సమావేశం -మిగతా 2 లో




## నా తెలంగాణలో బువ్వకోసం ఏడ్పులా

### -పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలు : కేటీఆర్

**హైదరాబాద్,**
కాంగ్రెస్ సర్కార్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. అన్నపూర్ణ వంటి నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా అని ఆవేదన వ్యక్తం చేశారు. 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డలు -మిగతా 2 లో

## ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే వచ్చా

- ప్రతి ఒక్కరికీ న్యాయంగా పనులు చేయించాలనే తపన ‘గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి
- పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం.
- పల్నాడు జిల్లా యల్లమందలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు



**గుంటూరు,31, డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయించాలనేదే తన తపన అని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యల్లమందలో చంద్రబాబు పర్యటించారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి.. వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో -మిగతా 2 లో

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి తరువాయి)

అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రాయాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

# ఇక చరిత్రలోకి జారుకున్న 2024

(మొదటి తరువాయి)

కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది. న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.

# ప్రజా పాలనలో అంతా మంచే చేస్తున్నాం

(మొదటి తరువాయి)

విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. నల్గొండ లోకసభ స్థానం పరిధిలోని నీటిపారుల ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచే ప్రాజెక్ట్ అని, ఎస్-ఎల్‌బిసి, బ్రాహ్మణవెళ్ళాంల నాకు ప్రథమ ప్రాధాన్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని, కాంట్రాక్టర్ పని చేయకపోతే మంత్రిరికి చెప్పాలన్నారు. నల్గొండ ప్రజల దశబ్దాల కల ఎస్-ఎల్‌బిసి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయకండని ఆయన సూచించారు. సీరియస్ గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చన్నారు. ఎస్-ఎల్‌బిసి ఒక వరల్డ్ వండర్.. అది పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని, చాలా భాద్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మా బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక పంట వదిలేశారు.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని, ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రి , డిప్యూటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనుల్ని వేగవంతం చేయండని, ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రిగా నేనున్నానన్నారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై సీరియస్ అయిన మంత్రి కోమటిరెడ్డి.. ఎంత ఆలస్యం అయితే అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు 3 మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని, అదిపూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి. నీళ్లు తీస్కోవచ్చున్నారు. ఈ ప్రాజెక్టుల విషయంలో నిధుల కొరత రాకుండా చూస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

## ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే వచ్చా

(మొదటి తరువాయి)

చంద్రబాబు ప్రసంగించారు. 'గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి. కనీసం నవ్వలేకపోయారు. ఇప్పుడు ఇంటింటికీ వచ్చి పింఛన్లు అందిస్తున్నాం. ఇంటి వద్ద కాకుండా ఆఫీస్‌లో ఇస్తే వెంటనే మెమో పంపిస్తా. ఫోన్లో జీపీఎస్ ద్వారా సమాచారం వస్తుంది. డ్రోన్లను కూడా సహాయ కార్యక్రమాల్లో వినియోగిస్తున్నాం. పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఐదు కోట్ల మంది ప్రజల కోసమే నేను కష్టపడుతున్నా. ఏ ఇంట్లో కష్టమొచ్చినా వాళ్ల ఇంట్లో నేనొక ప్రాణ స్నేహితుడి గా ఉండి వాళ్లను కాపాడుకుంటాను. నేను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే నా ఆలోచన. నాకు హైకమాండ్ ఎవరూ లేరు. ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్ ' అని చంద్రబాబు అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని చంద్రబాబు అన్నారు. 90 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సిద్దాంతాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని.. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక భద్రతా పింఛన్లను ఒక రోజు ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం పల్నాడు జిల్లా, నర్సరావుపేట మండలం యలమందల గ్రామంలో సీఎం చంద్రబాబు ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్దిదారులకు ఫెన్షన్ పంపిణీ చేసారు. అనంతరం ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. కాగా రాష్ట్రంలో మంగళవారం ఉదయం నుంచి ముమ్మరంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. కొత్త సంవత్సరం నేపథ్యంలో 31వ తేదీనే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. జనవరి 1కి ముందే పేదల ఇళ్లల్లో పింఛను డబ్బు ఉండాలని ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టింది. మంగళవారం ఉదయం నుంచి ఇప్పటి వరకు 85.45 శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు.

## నా తెలంగాణలో బువ్వకోసం ఏడ్పులా



(మొదటి తరువాయి)

ఆర్తనాదాలు చేస్తున్నారని అన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలి కేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపామని గుర్తు చేవారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలి కేకలు వినిపించే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. కానీ ఇప్పుడు అదే విద్యార్థులు గుప్పెడన్నం కోసం నేడు గుండెలవిసేలా రోదిస్తున్నారు.. సిగ్గు సిగ్గు అని విమర్శించారు. ఇది పాలకుల పాపం కానీ.. విద్యార్థులకు శాపంగా మారిందని చెప్పారు. జాగో తెలంగాణ జాగో అని ప్రజలకు పిలుపునిచ్చారు.

# దల్లేవాల్‌కు వైద్య సాయం

(మొదటి తరువాయి)

డిసెంబర్ 20న సుప్రీంకోర్టు పంజాబ్ సర్కార్ కి ఆదేశాలు జారీ చేసింది. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో.. దానికి ఒప్పుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది. అయితే, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్లతో నవంబర్ 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం దగ్గర దీక్ష చేపట్టారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తక్షణమే వైద్య సహాయం అందించాలని అత్యున్నత న్యాయస్థానం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కానీ, దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయి.. కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇవ్వడానికి అవకాశం రావడం లేదని సుప్రీంకోర్టు ముందు పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం చేసింది. కాగా, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టులో పంజాబ్ సర్కార్ తేల్చి చెప్పింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని అడగటంతో.. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల గడువు ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ వెల్లడించారు. నిరసన తెలియజేస్తున్న రైతులతో అధికారులు చర్చలు కొనసాగిస్తున్నారు.. దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

## ఫార్ములా-ఈ రేసు కేసులో మిగిసిన విచారణ

(మొదటి తరువాయి)

కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

## సీఎంతో చర్చల్లో రహస్యమేమి లేదు

(మొదటి తరువాయి)



అందరికి తెలిసిందేనని అన్నారు. ఇందులో రహస్యం ఏదీ లేదని అంటూ..ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదు.. అందరికీ తెలిసే జరిగింది. తెలుగు చిత్రపరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల చిత్రపరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ అభివృద్ధి పయనంలో చిత్రపరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కోరారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని చిత్రపరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించాం. అనవసర వివాదాల్లోకి చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మా మనవి. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరినీ కోరుతున్నాం. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోన్న చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నాం' అని దిల్ రాజు పేర్కొన్నారు. సోమవారం భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ... సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై మరోసారి స్పందించారు. కేవలం ప్రచారం కోసం, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే సినిమా వాళ్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడారని పేర్కొన్నారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం పాకులాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. సినిమా వాళ్లతో సెటిల్ చేసుకొని ఇప్పుడు ఏం మాట్లాడట్లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు స్పందించారు

## తెలుగు పంచాంగం 1/1/2025, బుధవారం

సమయ సమాచారం
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 5:49
తిథి
శుక్ల పక్ష విదియ
ప్రారంభం: జనవరి 1 ఉదయం 3:22
ముగింపు: జనవరి 2 ఉదయం 2:24
నక్షత్రం
ఉత్తరాషాఢ
ప్రారంభం: జనవరి 1 ఉదయం 12:03
ముగింపు: జనవరి 1 రాత్రి 11:46
శుభ సమయాలు
అమృతకాలం: ఉదయం 11:49 నుండి మధ్యాహ్నం 12:33 వరకు
అశుభ సమయాలు
రాహు కాలం: మధ్యాహ్నం 12:19 నుండి 1:42 వరకు
యమగండం: ఉదయం 8:12 నుండి 9:35 వరకు
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 11:57 నుండి 12:41 వరకు
వర్జ్యం: ఉదయం 7:57 నుండి 9:32 వరకు, రాత్రి 3:40 నుండి 5:14 వరకు

# తలకొండపల్లి ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- పెరుమాండ్ల సురేష్**

తలకొండపల్లి,31, డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) తలకొండపల్లి మండల యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ తలకొండపల్లి ప్రజలకు 2025 సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన తన సందేశంలో 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2025 సంవత్సరానికి స్వాగతం పలికారు. సురేష్ తన సందేశంలో 2024 సంవత్సరంలోని జ్ఞాపకాలు, మధుర స్మృతులు ప్రస్తావించారు. ప్రతి వ్యక్తి తన జీవితంలో కష్టాల నుంచి నేర్చుకున్న పాఠాలు భవిష్యత్తుకు ప్రేరణ కావాలని చెప్పారు.



రాబోయే 2025 సంవత్సరం ప్రేమ మరియు ఆనందంతో నిండి ఉండాలని, కష్టాలు మరియు సవాళ్లు లేని నూతన సంవత్సరాన్ని కోరుతూ సురేష్ తన శుభాకాంక్షలను తెలిపారు. నూతన సంవత్సరంలో తలకొండపల్లి ప్రజలు కలిసి మెలిసి, కుల మత భేదాలు లేకుండా అందరితో ఆప్యాయతతో మెలగాలని సురేష్ అన్నారు. 2025 సంవత్సరానికి అడుగుపెడుతూ మరిన్ని విజయాలను సాధించాలని ప్రజలను ఆహ్వానించారు. 2024కి వీడ్కోలు చెప్పి 2025లో విజయవంతమైన సంవత్సరాన్ని స్వాగతిద్దాం అని ఆయన సూచించారు. మరింత ఆనందం, ఆరోగ్యం మరియు విజయాలతో 2025 మీకు, మీ కుటుంబ సభ్యులకు సంతోషం కలగాలని సురేష్ మనసారా కోరుకున్నారు.

# ఉస్మానియా ఆసుపత్రిలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు

హైదరాబాద్, డిసెంబర్ 31,(నీలగిరి ఎక్స్ ప్రెస్) – ఉస్మానియా ఆసుపత్రిలో మంగళవారం జరిగిన ఆకస్మిక తనిఖీలో రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మరియు కమిషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్ ఆసుపత్రి రోగులకు సరఫరా చేసే ఆహార ప్రమాణాలను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా రోగులకు అందిస్తున్న భోజనం మెనూ ప్రకారం ఉందా లేదా అనే విషయాన్ని పరిశీలించడంతో పాటు ఆహార నాణ్యతను పరీక్షించారు. రోగులకు ఆరోగ్యకరమైన, పౌష్టిక ఆహారం అందించడమే ముఖ్యమని, 2013 నాటి నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టం ప్రకారం ఇది వారి హక్కు అని చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వారి తనిఖీల్లో కూరగాయలు, బియ్యం, చపాతీల నాణ్యతను పరిశీలించారు. దీనితో పాటు రోగులకు సరఫరా చేస్తున్న ఆహారంలో లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దడానికి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోగులకు మెమో ప్రకారం సరఫరా చేయబడని పక్షంలో కఠిన చర్యలు తప్పవని చైర్మన్



స్పష్టం చేశారు. ఈ తనిఖీ సమావేశంలో హాస్పిటల్స్ సూపర్డెంట్, ఆర్ఎంఓలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. రోగులకు నాణ్యమైన, పౌష్టిక ఆహారం అందించడం కోసం ప్రభుత్వం చేసే ఖర్చును గౌరవించడం అతి ముఖ్యమని ఈ తనిఖీ స్పష్టం చేసింది. ఈ తనిఖీ ద్వారా రాష్ట్ర ఆహార కమిషన్ రోగుల హక్కులను రక్షించడం మరియు వైద్య సేవల ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఉంచినట్లు తేలింది.

# సిత్యా నాయక్ కు ఉప్పల వెంకటేష్ చేయూత

కల్వకుర్తి, డిసెంబర్ 31,(నీలగిరి ఎక్స్ ప్రెస్) – కల్వకుర్తి పట్టణ పరిధిలోని తెర్నికల్ గ్రామ తండాకు చెందిన రత్లావత్ కమ్లి మరియు సీత్యా నాయక్ నివాసముంటున్న గుడిసె నిన్న ప్రమాదవశాత్తూ పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. ఈ ఘటనతో ఒక్కసారిగా నిరాశ్యులైన త్యా నాయక్ కుటుంబానికి అండగా నిలిచిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్, వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందించడం జరిగింది. వ్యవసాయం కట్టుబడిన ఈ కుటుంబానికి 50 కిలోల బియ్యం, 20 రకాల నిత్యవసర సరుకులు మరియు బట్టలు అందించి, మానవతా దృక్పథంతో స్పందించిన వెంకటేష్, ఈ కుటుంబం పునరుద్ధరణలో ముఖ్యమైన పాత్ర పోషించారు. సిత్యా నాయక్ కుటుంబ సభ్యులు, వెంకటేష్ యొక్క సహాయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన సాయంతో తమకు వెలుగు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతులకు,రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- కేవీఎన్ రెడ్డి**

హైదరాబాద్, డిసెంబర్ 31, 2024 – రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కె.వి.ఎన్.రెడ్డి రైతులకు మరియు రైతుల కోసం కృషి చేసే వారి సహచరుడు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కే.వి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి రైతు ఆరోగ్యంగా, ఆదర్శ రైతుగా నిలవాలని,



కొత్త సంవత్సరంలో కష్టాలు తొలగిపోయి అభివృద్ధి పథంలో అడుగులు వేయాలని తమ కోరికనెరవేర్చాలని ఆకాంక్షించారు. రైతులు దేశానికి వెన్నెముక అని చెప్పిన రేవంత్ రెడ్డి కి, నూతన సంవత్సరంలో 12 నెలలు విజయం, 52 వారాలు నవ్వు, 365 రోజులు ఆనందం, 8760 గంటలు ఆనందం, 525600 నిమిషాలు అదృష్టం మరియు 31536000 సెకండ్ల శాంతి ఉండాలని ఆకాంక్షించారు. ఇది మాత్రమే కాకుండా, నూతన సంవత్సరంలో రైతులు అభివృద్ధి పథంలో నడవాలని, అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్) – వెల్దండ మండల కేంద్రంలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వెల్దండ మండల సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు మరియు కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు, వెల్దండ మండల ప్రజలకు, రైతులకు



మరియు రైతు మహిళలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు సంక్షేమ పథకాలు కొత్త సంవత్సరంలో అందరికీ అందుబాటులోకి వస్తాయని, ముఖ్యమంత్రి రైతుల పట్ల సానుకూలంగా ఉండడం వల్ల మంచి జరగాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖశాంతులతో కొత్త సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా, అంతా మంచి జరగాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పత్రీజీ ధ్యాన మహాయాగం ముగింపు వేడుకలు





**-అంబరాన్నంటిన సంబురాలు**



కడ్తాల్, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్): భారతదేశ గొప్పతనం.. ధ్యానమే... ధ్యానంతోనే అందం.. ఆనందం... ధ్యాన తోనే ఆరోగ్యం... సౌభాగ్యం... ధ్యానంతోనే జీవితం మోక్షం... ప్రతి జీవిలో భగవంతుడు ఉన్నాడని పిరమిడ్ వ్యవస్థాపకులు, ప్రపంచ ధ్యాన గురువు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ కూతురు పరిణిత పత్రీ, ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి, అన్నారు. ది హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కరెడ్డి ఆధ్వర్యంలో 11 రోజుల పాటు డిసెంబర్ 21 నుంచి 31 వరకు కడ్తాల్ మహేశ్వర పిరమిడ్లో చేపడుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం, వేడుకలు మంగళవారం 11వ రోజు వేడుకలు ఘనంగా ముగిశాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది ధ్యానులు హాజరై పత్రీజీ శక్తి స్థల్ ధ్యానంతో నివాళులర్పిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి 7.30 గంటల వరకు నిర్వహిస్తున్న ప్రాతఃకాల ధ్యానానికి వేల మంది పిరమిడ్ మాస్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యాన్ని, ధర్మాన్ని అనుసరించి ముందుకు సాగేవారు ఆనందయ జీవితాన్ని, ఆత్మ జ్ఞానాన్ని, దైవానుగ్రహాన్ని పొందుతారన్నారు. చేసే పనిని బట్టి ఫలితం ఉంటుందన్నారు. శ్వాస మీద ధ్యాసతోనే వ్యక్తికి



పరిపూర్ణ స్థితి లబి స్తుందని, ఆది ధ్యానం ద్వారానే సిద్ధిస్తుందన్నారు. ఆధ్యాత్మిక జ్ఞానంతోనే ఆనందమైన జీవితం సాధ్యమవుతుండన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవ భావంతో మెలుగాలని, ప్రపంచం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ధ్యాన సంబురాల్లో భాగంగా పిరమిడ్ ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. పత్రీజీ ధ్యాన మహాయాగం వేడుకలకు సకల సౌకర్యాలు కల్పించిన హైదరాబాద్ ట్రస్ట్ సభ్యులను, సంగీత విద్వాంసులను, ట్రస్ట్ సభ్యులను పత్రీజీ కుమార్తెలు పరిణితి పత్రీ, విజయ భాస్కర్ రెడ్డి కళాకారులు, కవులు, ఆధ్యాత్మిక వేత్తలను పిరమి నిర్వాహకులు సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు రాంబాబు, సాంబశివరావు, హన్మంత రాజు, నిర్మలా దేవి, సాగర్ మధుమోహన్, బాలకృష్ణ, శ్రీరామ్ గోపాల్, దామోదర్, మాదవి, లక్ష్మి, పిరమిడ్ మాస్టర్స్, స్థానిక ప్రజా ప్రతినిధులు నిధులు తదితరులు ఉన్నారు.

# పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– షాద్ నగర్ సిఐ విజయ్ కుమార్.**




షాద్ నగర్,31 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
షాద్ నగర్ పోలీస్ స్టేషన్ సీఐ విజయ్ కుమార్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజే మరియు సౌండ్ బాక్స్ లకు, పెద్ద పెద్ద శబ్దాలకు ఎలాంటి అనుమతులు లేవు. రిసార్ట్ మరియు ఫామ్ హౌస్ లపై ప్రత్యేకమైన నిఘా వుంటుంది.రిసార్ట్ మరియు ఫార్మ్ హౌస్ లలో ఎలాంటి ఆశీల్లత కార్యక్రమాలు జరపకూడదు. మద్యం త్రాగి, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, చేసిన వాహన నియామ నిబందలను పాటించకుండా వాహనాలు నడిపిన వారిపై వాహనాలు సీజ్ చేసి చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 31 డిసెంబర్ అర్ధరాత్రి సమయం లో నూతన సంవత్సరం వచ్చిన సంధార్భంగా ఎవ్వరూ కూడా రేసింగ్ లు , బైక్ ర్యాలీలు చేయుటకు అనుమతి లేదు. 31 డిసెంబర్ సాయంత్రం నుండి నూతన సంవత్సరం ఉదయం సమయం వరకు మండల వ్యాప్తంగా పకడ్బందీగా పెట్రోలింగ్ మరియు బందో బస్త్, నాకాబందీ, వాహన తనికీలు మరియు డ్రంక్ డ్రైవ్ టెస్ట్ లు, నిర్వహించడం జరుగుతుంది. బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా వేడుకల పేరుతో ఇతరులకు ఇబ్బందులు గురిచేసిన యెడల అట్టి వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలీసు శాఖ నుండి వెలువడిన సూచనలు సలహాలను అతిక్రమించిన వారిపై ప్రజా భద్రత రీత్యా చట్టపరమైన చర్యలను తీసుకోవడము జరుగుతుంది.... ప్రజలకు ఏమైనా శాంతిభద్రతల సమస్య ఉంటే డైల్ 100 కి కాల్ చేయాలని తెలిపారు...

# డబ్బులు అడిగితే చర్యలు తప్పవు

**-రంగారెడ్డి జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు**

**-షాద్ నగర్ ప్రభుత్వాసుపత్రిలో రోగుల వద్ద డబ్బుల వసూళ్లపై విచారణ**



షాద్ నగర్,31 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):
ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగుల వద్ద ఎవరైనా సిబ్బంది డబ్బుల వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ఓపి విభాగంలో శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి చికిత్స కోసం వచ్చిన రోగుల వద్ద ఓపి చీటీలు రాయడానికి శ్రీధర్ రెడ్డి పేషెంట్ ఒక్కొక్కరి వద్ద పది రూపాయలు వసూలు చేస్తున్నట్లు సోషల్ మీడియా, ఇతర మీడియాల్లో వచ్చిన కథనాల ఆధారంగా విచారణ జరుగుతున్నట్లు జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. మూడు నెలల క్రితం స్టాంపులు వేసి ఐదు రూపాయల మేరకు నిబంధనల ప్రకారం సొసైటీకి డబ్బులు తీసుకున్న మాట వాస్తవమేనని ధ్రువీకరించారు. అట్టి డబ్బులు ప్రభుత్వానికి చేరుతాయని అధికారి తెలిపారు. మూడు నెలల నుండి ఆ ప్రక్రియ కూడా నిలిపివేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాకాకుండా అక్రమంగా వసూలు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విచారణలో భాగంగా రోగులను పలువురిని ప్రశ్నించినట్లు అధికారి తెలిపారు. వారు తమ వద్ద డబ్బులు తీసుకోలేదన్న విషయాన్ని ధ్రువీకరించారని ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. అయితే అధికారులు వస్తున్న సందర్భంగా సిబ్బంది డబ్బులు తీసుకోలేదని, లేకపోతే డబ్బులు తీసుకుంటారని మరికొందరు అక్కడ వెంకటేశ్వరరావు దృష్టికి తెచ్చారు. ఎక్స్ రే విభాగంలో పనిచేస్తున్న శ్రీధర్ రెడ్డి మరో సిబ్బందికి బదులు ఓపి విభాగంలో పనిచేస్తున్నాడని వెంకటేశ్వరరావు తెలిపారు. డబ్బులు తీసుకున్నట్లు రుజువైతే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ కూడా ఆదేశాలు జారీ చేశారని వాస్తవాలు తెలిశాక కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు..

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు



వంగూరు, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)
వంగూరు మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు కల్వకుర్తి వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండితరావు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు, రైతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దేశినేని పండితరావు మాట్లాడుతూ, కొత్త సంవత్సరంలో రైతులకు గిట్టుబాటు ధరలు ఉండేటట్లు రైతుల సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. రైతుల పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్న విషయం విధితమే అని, కల్వకుర్తి మార్కెట్ యార్డ్ ను సరికొత్త అంగుళాలతో తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, వంగూరు నియోజకవర్గం ప్రజలు, కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు మరియు నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కానిస్టేబుల్ విజేందర్ రెడ్డికి గ్రూప్-4 జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం

కల్వకుర్తి,డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)
: కల్వకుర్తి పట్టణ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ విజయేందర్ రెడ్డి కి గ్రూప్-4 జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపిక కావడం విశేషం. మహబూబ్ నగర్ లో రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఈ పదవికి ఎంపికైన ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. కానిస్టేబుల్ విజయేందర్ రెడ్డి మూడు సంవత్సరాలుగా కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు గ్రూప్-4 ఉద్యోగం సాధించడం ద్వారా తన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంలో ఆయనను మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తూ పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ శుభసందర్భంలో ఎస్సై కృష్ణయ్య, ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ లచ్చనాయక్, లక్ష్మణ్ మరియు ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. వారు విజయేందర్ రెడ్డికి మునుముందు మరెన్నో విజయాలను ఆకాంక్షించారు.

## వెల్దండ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



వెల్దండ, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):
– వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు ఈరోజు సింగల్ విండో డైరెక్టర్లకు, రైతులకు, మహిళా రైతులకు మరియు వెల్దండ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భాస్కరరావు మాట్లాడుతూ, కొత్త సంవత్సరంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతుల సమస్యలు నెరవేరుస్తానని, ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటానని, రైతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

**-అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు... ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**


**-అభివృద్ధి, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు అందరికీ కలగాలని... ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**-తన అభిమానుల కోసం దేనికైనా సిద్ధం**



షాద్ నగర్,31 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్ ను విడుదల చేసారు. ఈ నూతన సంవత్సరం వేళ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి మాధవి రవీందర్, గారు తాజా మాజీ ఉపసర్పంచ్ హనుమంత్ రెడ్డి, గారు మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, గారు గణేష్ గౌడ్, ప్రభు, మనోహర్, మధు, రాము, కుమార్, చిట్టి యాదవ్, షఫీ, రవి, రమేష్, తేజ యాదవ్, శ్రీరామ్ యాదవ్, రాజేందర్, శివ, పవన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి



వెల్దండ డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)
వెల్దండ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, వెల్దండ మాజీ జెడ్పిటిసి డాక్టర్ ద్వాప విజితా రెడ్డి, వెల్దండ మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పత్రిక మిత్రులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆసియాదేశాలలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకుంటారు. జంగిలి యాదగిరి కూడా మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశించారు.

## హెడ్మాస్టర్ రాములు పై దాడి ఘటన పై ఆమనగల్ తాలో నిరసన



ఆమనగల్, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)
– ప్రజా సంఘాలు, సిపిఎం పార్టీ, బీఎస్పీ, కెవిపిఎస్ మరియు అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో హెడ్మాస్టర్ రాములు పై జరిగిన దాడి ఘటనపై ఆమనగల్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రలో భాగంగా, మాల వేసుకున్న విద్యార్థి కాళ్లు కాళ్లు ముగించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారంగా కేసు పెట్టాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. నిరసనలో పూలే జాతర అధ్యక్షులు జి సుధాకర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ చెన్నయ్య, సిఐటియు కన్వీనర్ జే పెంటయ్య, సిపిఎం నాయకులు గుమ్మడి కురుమయ్య, బీఎస్పీ నాయకులు బాలు, ఇతరులు పాల్గొన్నారు.

## కుభ్య తాండ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అనిల్ నాయక్



మాడుగుల,31 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):
కుభ్య తాండ గ్రామపంచాయతీ ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు యువ నాయకులు నేనావత్ అనిల్ నాయక్. గ్రామ అభివృద్ధి కోసం తాను ఎప్పటికీ ముందుంటానని, ప్రతి ఒక్కరి సహకారంతో గ్రామాన్ని మరింత అందమైన భవిష్యత్తు వైపు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. "ఈ కొత్త సంవత్సరం అందరికీ ఆనందం, శాంతి, సమృద్ధి కలిగించాలని కోరుకుంటున్నాను. మీకు సహాయం చేయడం నా కర్తవ్యమని భావిస్తున్నాను," అని అనిల్ నాయక్ అన్నారు.

## నందిగామలో ఎమ్మెల్యే పర్యటన





రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)
– నందిగామ మండల కేంద్రంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక నేతలతో కలిసి ప్రజా ప్రతినిధులు డైరెక్టర్ చాకలి నరసింహ, మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి అల్వాల్ వెంకటయ్య ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. డైరెక్టర్ చాకలి నరసింహ ఇంట్లో అల్పాహారం స్వీకరించిన వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి గా నీల రవీందర్



**రంగా రెడ్డి జిల్లా, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** – రంగా రెడ్డి జిల్లా యువజన సంఘం కోశాధికారి గా షాద్ నగర్ కు చెందిన సామాజిక వేత్త నీల రవీందర్ నియమించడం జరిగింది. సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని నీల రవీందర్ కు ఈ పదవి రావడం సంతోషించదగ్గ విషయమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమ్రావాది లక్ష్మీనారాయణ కి మరియు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ కి నీల రవీందర్ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.

## స్థానిక సమరానికి సిద్ధం కండీ

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరిభూపాలాచారి



**షాద్ నగర్,31 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సంస్థాగత పర్వంలో భాగంగా వీరన్నపేట గ్రామంలో బూత్ నంబర్లు 92, 93 లలో బీజేపీ నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరిభూపాలాచారి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు త్వరలో మండల కమిటీలు జిల్లా కమిటీల ఎన్నికలు పూర్తి చేసుకొని ప్రజా సమస్యల పైన ఉద్యమాలు చేపడతామని అన్నారు కార్యక్రమంలో శివ,మహేష్,శేఖర్, శ్రీశైలం నరేష్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## విజయ్ భాస్కర్ రెడ్డి దంపతులను సన్మానించిన ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్



**కడ్తాల్,డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ ముగింపు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. 11 రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలు మంగళవారం ళ ముగిశాయి. ఈ సందర్భంగా పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి దంపతులను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఆసియాలోనే రెండు అతిపెద్ద పిరమిడ్ అయిన మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ కడ్తాల్ కు వన్నెతెచ్చే విధంగా ఉందని ఆయన అన్నారు. ప్రపంచ ధ్యానులంతా కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకొని 11 రోజులపాటు ధ్యానం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు. 11 రోజులపాటు వచ్చినటువంటి ధ్యానంలోకి ఎలాంటి లోటుపాటి లేకుండా చూసుకొని విజయవంతంగా ముగించినందుకు ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డికి అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్ శంకర్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు జగన్ అంజి ప్రేమ్ రాజు భీమన్ శ్రీను గణేష్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ క్యాలెండరును ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని



**వనపర్తి,31 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
మంగళవారము విద్యాధికారి కార్యాలయంలో తపస్ వనపర్తి జిల్లా నూతన ఆంగ్ల సంవత్సరం 2025 క్యాలెండర్ను ఆవిష్కరించిన వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని మాట్లాడుతూ తపస్ కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ 2025 సంవత్సరం ఉపాధ్యాయులకు అందరికీ మంచి జరగాలని విద్యార్థుకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి, తపస్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్,తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడు, తపస్ జిల్లా మీడియా ఇన్చార్జి శశివర్ధన్, తపస్ జిల్లా టెక్నికల్ కన్వీనర్ మల్లేష్ యాదవ్, వనపర్తి మండల అధ్యక్షులు రాములు ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పెద్దమందడి మండలం అధ్యక్షులు ఈశ్వర్ కొత్తకోట మండలం ప్రధాన కార్యదర్శి అరవింద్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతయ్య,ఈశ్వర్ రాకేష్ రెడ్డి, కురుమూర్తి రవికుమార్ కొత్తకోట మండల కార్యవర్గ సభ్యులు అక్షయ్ కుమార్, రామ్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## అనూస్ లో అంగరంగ వైభవంగా గ్రీన్ డే



**వనపర్తి,31 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తిజిల్లా కేంద్రం లో అనూస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు యాజమాన్యులు, అంగరంగ వైభవంగా గ్రీన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు గ్రీన్ దుస్తులు ధరించి కోలాహలం చేశారు. పలువురు ఉపాధ్యాయులు గ్రీన్ దేగొప్పతనం గురించి ఉపన్యాసంలు ఇచ్చారు. విద్యార్థిని విద్యార్థులు పాటలు, నృత్యాలు,చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ అరుణ, స్వాతి రెడ్డిలు పాల్గొని చిన్నారులను గొప్పగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు తిలకించి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఎండి సిరాజ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జూపల్లి భాస్కరరావు మరియు రాములు యాదవ్

**చారగొండ,డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చారగొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు, చారకొండ మండల యువసేన అధ్యక్షుడు ఎండి సిరాజ్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు అందుకున్నారు. సత్య హరిచంద్ర ఫౌండేషన్ అధ్యక్షుడు రాములు యాదవ్, కార్యకర్తలు కలిసి ఎండి సిరాజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషకరమైన శుభవార్త అని జూపల్లి గ్రామస్తులు తెలిపారు.

## వివాహ దినోత్సవ శుభవేళ... అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

-అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ గావించిన కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**షాద్ నగర్,31 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక శివమారుతి అయ్యప్ప గీత అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు ప్రతిరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరుగుతుంది. అత్యంత కఠిన నిష్టతో, స్వామివారిని ఆరాధించి ప్రతినిత్యము పూజలు చేస్తూ, ప్రతి మండల పూజలలో పాల్గొంటూ అయ్యప్ప స్వామి ఆరాధిస్తూ శబరిమలకు వెళ్లి వచ్చేంతవరకు స్వామిని సేవిస్తూ ఉండే అయ్యప్ప స్వాములకు ఒకరోజున బిక్ష ఏర్పాటు చేయడం అత్యంత పుణ్యఫలం మరియు సంతోషకరం. అలాంటి అయ్యప్ప స్వాములు అన్నా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఈరోజు తమ వివాహ దినోత్సవ సందర్భంగా స్థానిక శివమారుతి అయ్యప్ప గీత మందిరంలో కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డిలు నిర్వహించారు. అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమంలో అశేష అయ్యప్ప భక్తజన సందోహంతో పాటు, పలువురు నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరి చేయండి

-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ని కోరిన ఎమ్మెల్యే



**షాద్ నగర్,31 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి ని కోరారు. పక్క నియోజకవర్గాలైన పరిగి, జడ్చర్ల తో పాటు షాద్ నగర్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కాలేజీ లేనందున నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న షాద్ నగర్ లో మైక్రోసాఫ్ట్,పిఎన్జి లాంటి పెద్ద సంస్థలు తమ కార్యాలయాలు స్థాపించి ఐటీ రంగాన్ని షాద్ నగర్ కు విస్తరించిన నేపథ్యంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే చాలామంది విద్యార్థులు విద్యను అభ్యసించి పెద్ద కంపెనీలలో సులువుగా కొలువులు సాధించే అవకాశం ఉంది. కాబట్టి ఇంజనీరింగ్ కళాశాలలో మంజూరీ కై సహకరించగలరని కోరారు. ఎమ్మెల్యే గారి అభ్యర్థనను స్వీకరించిన చైర్మన్ షాద్ నగర్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కళాశాల కోసం కమిటీని వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని తెలిపారు.

## కిమ్యా నాయక్ మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు

– ఎమ్మెల్యే కసిరెడ్డి



**వెల్దండ, డిసెంబర్ 31, 2024**
– వెల్దండ మండలంలో ఈరోజు కిమ్యా నాయక్ మరణం తీరని లోటు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ తెలిపారు. 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, పార్టీ గెలుపు కోసం పనిచేసిన కిమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి.
కిమ్యా నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కిమ్యా మృతి దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కిమ్యా మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ప్రజా ప్రతినిధులు కిమ్యా నాయక్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, వెల్దండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, వెల్దండ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి హమ్మద్, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాండు నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా సేవ దళ్ అధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి, ఎండి రషీద్, కిష్టాలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే




**కల్వకుర్తి, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
– కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జనవరి 1 న నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ రోజును మన దేశంలో కూడా ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఒక్కొక్క దేశంలో, ఒక్కొక్క కేలెండర్ ప్రకారం నూతన సంవత్సరం ప్రారంభం అవుతుంది. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ, పత్రిక ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రజలకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బాలాజీ సింగ్



**కల్వకుర్తి, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
– రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
ఒక సంవత్సరం ముగింపు మరియు కొత్త సంవత్సరం ప్రారంభం సందర్భంగా, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోని వివిధ దేశాలు మరియు ప్రాంతాల్లో వివిధ తేదీల్లో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించుకుంటారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

# అచ్చంపేటలో ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**అచ్చంపేట, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
– అచ్చంపేట పట్టణ కేంద్రంలో నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరంగా మారాయి. ఈరోజు అచ్చంపేటలో 12వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన వారికి సర్వే చేసి ఆ కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశానుసారము, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నిరుపేదల పట్ల మానవతా హృదయంతో, ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు ఉండాలని ఆశయంతో అచ్చంపేటను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఈరోజు సర్వేలో పాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఐ.ఎన్టియుసి తాలూకా అధ్యక్షుడు మమ్మద్ అలీ, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు అరిఫ్, శ్రీనివాసులు, శీను, సుశీల, తేతలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిల్లా జక్కమ్మ కుటుంబాన్ని పరామర్శించిన సత్య హరిచంద్ర పౌండేషన్ అధ్యక్షుడు రాముల యాదవ్



**చారకొండ,డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో అంకిళ్ళ జక్కమ్మ (75) అనారోగ్యంతో మరణించారు. ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి సత్య హరిచంద్ర ఫౌండేషన్ అధ్యక్షుడు రాములు యాదవ్ సహా గ్రామస్థులు నివాళులు అర్పించారు. 1991 నుండి వరి నాట్ల కూలి రేట్లు పెంచాలని పోరాటాలు నడిపిన అంకిళ్ళ జక్కమ్మ, గ్రామంలో దళిత నారీమణిగా నిలిచారు. అప్పటి వరి నాట్లకూ కూలీలకు సమానమైన వడ్లు ఇవ్వాలని చేసిన పోరాటం ప్రభావంతో గ్రామంలోని కూలీల రేట్లు దశలవారీగా పెరిగాయి. సత్య హరిచంద్ర ఫౌండేషన్ అధ్యక్షుడు రాములు యాదవ్ మాట్లాడుతూ, “అంకిళ్ళ జక్కమ్మ పోరాటం వల్లనే జూపల్లి గ్రామంలో కూలీల రేట్లు పెరిగాయి. ఆమె లేని లోటు గ్రామానికి తీరని లోటు” అని తెలిపారు. ఆమె చేసిన కృషి వల్ల గ్రామంలో రైతు సంఘాలు ఏర్పడి, కూలీల రేట్లు పెరిగాయి. జక్కమ్మ లేకుండా గ్రామం తన గొప్పతనాన్ని కోల్పోతుందంటూ గ్రామస్థులు దుఃఖిస్తున్నారు. ఆదివారం జక్కమ్మ పార్థివదేహానికి ఘన నివాళి అర్పించడం జరిగింది. గ్రామస్తులు, కూలీలు ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆమె చేసిన పోరాటాలు, సేవలు అన్నీ గ్రామం మొత్తానికి స్ఫూర్తిగా నిలుస్తాయి. జక్కమ్మ జీవితం, పోరాటం నిత్య స్ఫూర్తి.

# జనవరి 4న వనపర్తికి ఉపముఖ్యమంత్రి

**వనపర్తి,31 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
జనవరి 4వ తేదిన వనపర్తి నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వస్తున్నారని పలు అభివృద్ధి పనుల ప్రారంభంలో పాల్గొననున్నట్లు వెల్లడించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి. జనవరి 4వ తేదీన వనపర్తి నియోజకవర్గం పరిధిలోని గోపాల్పేట, రేవల్లి మండలాలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులుమల్లుభట్టి విక్రమార్క పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన జనవరి 4వ తేదీ శనివారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు రేవల్లి మండల పరిధిలోని తల్పునూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించనున్నారు మధ్యాహ్నం 3 గంటలకు గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంను ప్రారంభించనున్నారు. అనంతరం గోపాల్పేట మండల కేంద్రంలోని పద్మావతి గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తలసమావేశంలో ఆయన పాల్గొననున్నారు ఇట్టి కార్యక్రమానికి జిల్లా



మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి. చిన్నారెడ్డి పార్లమెంటు సభ్యులుడాక్టర్ మల్లు రవి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొంటారు. కావున ఇట్టి కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గోపాల్పేట, రేవల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు, వనపర్తి,పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అన్ని మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండలాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, వ్యవసాయ అనుబంధ సంఘాల నాయకులు, ఎస్సీ ,ఎస్టీ,మైనార్టీ సంఘాల నాయకులు, ఎన్ఎస్యూఐ విభాగం నాయకులు, మహిళా సంఘాల అధ్యక్షురాలు ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టు మీదుగా ఏరో రైడర్ బస్సులు సేవలు ప్రారంభం

**హైదరాబాద్, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
– శంషాబాద్ నుంచి తుక్కుగూడ వరకు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మీదుగా ఏరో రైడర్ ఆర్డినరీ బస్సులను ప్రారంభిస్తున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఈ సర్వీసులు జనవరి 1 నుంచి ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, వివిధ కార్గో, ఫార్మా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. నెలవారీ బస్‌పాస్ రూ.1,150తో ఏరో రైడర్ తో పాటు సిటీ ఆర్డినరీ, సబర్బన్ బస్సుల్లో కూడా ప్రయాణించవచ్చని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు సందర్శించాలనుకునే వారు ఈ ఏరో రైడర్ బస్సులను వినియోగించుకోవచ్చని చెప్పారు. శంషాబాద్ బస్‌స్టేషన్ నుంచి తుక్కుగూడకు, తుక్కుగూడ నుంచి శంషాబాద్ బస్‌స్టేషన్‌కి ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రతి గంటకు ఓ బస్సు అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. ఈ




మార్గాల్లో ప్రయాణించేవారు ఈ సేవలను ఉపయోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. మహాలక్ష్మీ పథకం కింద ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఏరో రైడర్ బస్సుల్లో కూడా ఈ ఉచిత ప్రయాణం వర్తిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు సిటీ ఆర్డినరీ, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్న సంగతి కూడా తెలిసిందే. ఈ బస్సుల్లో జీరో టికెట్ తీసుకొని ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించారు. ఇది ప్రారంభించిన తర్వాత బస్సుల్లో రద్దీ పెరిగిందని, గతంలో రోజుకి 25 లక్షల మంది ప్రయాణిస్తే, ప్రస్తుతం ఆ సంఖ్య 55 లక్షలకు పైగా పెరిగిందని అధికారులు తెలిపారు.

# గోవా గోల్..మాల్...!!

**– నూతన సంవత్సరం వేళ పర్యాటకుల కరువు...!!**
**–గోవా లో పెరుగుతున్న మోసాలా కారణమా...**

**హైదరాబాద్,31 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గోవాలోని ప్రతి బీచ్ లో వేడుకలు ఉత్సాహంగా జరుగుతుంటాయి. నైట్ పార్టీలలో సందడి తారా స్థాయికి చేరుతుంది. ఈ పార్టీలకు హాజరు కావడానికి ఎక్కడెక్కడ నుంచో పర్యాటకులు వస్తుంటారు. ఆకాశమే హద్దుగా సందడి చేస్తుంటారు. మరి కొంతమంది బీచ్ ఒడ్డున కూర్చుని సముద్రాన్ని చూస్తూ.. అక్కడ రకరకాల సాహస క్రీడలలో పాలుపంచుకుంటారు. సముద్ర ప్రాంతం కాబట్టి ఇక్కడ రకరకాల వంటకాలు అందుబాటులో ఉంటాయి. సీ ఫుడ్ లో ప్రపంచ స్థాయిలో ఉంటుంది. పైగా ఇక్కడ పోర్చుగీస్ తరహాలో భవనాలు ఉంటాయి. పేరుకు గోవా ఇండియా లో ప్రాంతమైనప్పటికీ ఇక్కడ పాశ్చాత్య సంస్కృతి కనిపిస్తుంది. మద్యం ధరలు ఇక్కడ తక్కువగా ఉంటాయి. ప్రతిరోజు ఇక్కడ పార్టీ కల్చర్ కనిపిస్తుంది కాబట్టి.. పర్యాటకులు ఎక్కువగా వస్తూ ఉంటారు. విదేశాల నుంచి కూడా భారీగా వస్తూ ఉంటారు. గోవా చిన్న రాష్ట్రం కాబట్టి.. పర్యాటకం ద్వారా వచ్చే ఆదాయమే ఈ రాష్ట్రానికి ప్రధాన వనరు. అందువల్లే ఇక్కడ టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం విస్తృతంగా చర్యలు తీసుకుంటూ ఉంటుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో కాటేజీలు, రిసార్టులు, రెస్టారెంట్లు ఉంటాయి. ప్రైవేట్ ఆధ్వర్యంలో కూడా ఇదే స్థాయిలో ఉంటాయి.

**ఈ ఏడాది కళ తప్పింది**
మన దేశానికి పక్కనే ఉన్న బాలి, థాయిలాండ్,




వియత్నాం వంటి దేశాలకు ఫ్లైట్ టికెట్ ధరలు తక్కువగా

**దానికి తోడు మోసాలు..**
సాధారణగా డిసెంబర్ 31 నైట్ వేడుకలు అంబరాన్ని అంటే విధంగా సాగుతుంటాయి. ప్రత్యేకంగా ఈ వేడుకల కోసం ఎక్కడెక్కడ నుంచో పర్యాటకులు గోవా వస్తూ ఉంటారు. పర్యాటకుల తగ్గట్టుగా ఇక్కడికి హొటల్స్ ప్రత్యేక ఆఫర్లు పెడుతుంటాయి. రాత్రి మొత్తం పర్యాటకులు చిల్ అయ్యేవిధంగా రకరకాల ఏర్పాట్లు చేస్తుంటాయి. మద్యం, వంటకాలు, ప్రత్యేకంగా గడిపేందుకు గదులు వంటి అనుభూతులను పర్యాటకు ఇస్తుంటాయి. అయితే గోవాలో ఈసారి పరిస్థితి విరుద్ధంగా మారింది. పర్యాటకులతో సందడిగా ఉండాల్సిన గోవా ప్రాంతం నిర్మానుష్యంగా కనిపిస్తోంది. పర్యాటకులు లేక రెస్టారెంట్లు, రోడ్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. గతంలో నూతన సంవత్సర వేడుకల ముందు హొటళ్లు కిటకిటలాడేవి. రూములు కూడా దొరకపోయేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.. మన దేశానికి పక్కనే ఉన్న బాలి, థాయిలాండ్, వియత్నాం వంటి దేశాలకు ఫ్లైట్ టికెట్ ధరలు తక్కువగా ఉన్నాయి. గోవా కైతే ఫ్లైట్ టికెట్ ధరలు ఎక్కువగా ఉన్నాయి. దీనికి తోడు ఈ ప్రాంతంలో మోసాలు ఇటీవల పెరిగాయి. పర్యాటక సేవలు గతంలో మాదిరిగా లేవు. దీంతో ఇక్కడికి రావాలంటేనే పర్యాటకులు భయపడుతున్నారు. ఇక స్థానికంగా ఉన్న రిసార్ట్లు కూడా ప్రత్యేక ఆఫర్లు ఇవ్వడంతో.. అక్కడిదాకా వెళ్లడం ఎందుకనిచాలామంది గోవా రావడానికి విముఖత ప్రదర్శిస్తున్నారు. పర్యాటకులు రాకపోవడంతో తమ వ్యాపారాలు మొత్తం పడిపోయాయని గోవాలోని స్థానికులు వాపోతున్నారు. " గతంలో చేతినిండా వ్యాపారాలు జరిగేవి. మాకు లాభాలు కూడా భారీగానే వచ్చేవి. ఈసారి పరిస్థితి మారిపోయింది. ఇలా ఎందుకు జరుగుతుందో అర్థం కావడం లేదు. ఈసారి మాకు భారీ నష్టాలు తప్పేలా లేవని" గోవాలోని హొటళ్ల నిర్వాహకులు చెబుతున్నారు.

ఏకాకి అయిపోతున్నాడు
మనిషి
తల్లడిల్లిపోనున్నాడు
ఏదో ఒక రోజున...

ఉదయమే
మేల్కొల్పడానికి
అమ్మ అక్కర్లేదు
- అలారం ఆప్ ఉంది!

నడక వ్యాయామానికి
మిత్రుడి తోడక్కర్లేదు
- స్టెప్ కౌంటర్ ఉంది!

వండి పెట్టడానికి
అమ్మ అక్కర్లేదు
- జొమాటో స్విగ్గి యాప్ లు ఉన్నాయి!

ప్రయాణం చేయడానికి
బస్సు అక్కర్లేదు
- ఉబర్,ఓలా యాప్ లు ఉన్నాయి!

అడ్రెస్ కనుక్కోవడానికి
టీ కొట్టోడో
ఆటో డ్రైవరో అక్కర్లేదు
- గూగుల్ క్రోమ్ ఉంది!

పచారీ సామాన్లు
కొనడానికిజి
ఇంతకాలమూ అందుబాటులో
ఉన్న కిరాణా దుకాణంతో
పని లేదు
- బిగ్ బాస్కెట్ ఉంది!

బట్టలు కొనుక్కోవడానికి
దుకాణానికి వెళ్ళక్కర్లేదు
- అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ఉన్నాయి!

వెళ్ళి ప్రత్యక్షంగా కలిసి
నవ్వుకుంటూ మాట్లాడుకోవడానికి
మిత్రుడక్కర్లేదు
- వాట్సాప్,ఫేస్బుక్ వంటివి ఉండనే ఉన్నాయి!

అప్పిమ్మని అడగడానికి
సన్నిహితుడో దగ్గరి బంధువో
ఉండక్కర్లేదు
- పేటీఎం ఉంది!

మరిన్ని విషయాలు
తెలుసుకోవడానికి
- గూగుల్ ఉండనే ఉంది!

ఇలా
ఏకాకిగా బతకడానికి
అన్ని రకాల వసతులూ
ఉన్నాయి
యాప్ అనే భూతం రూపంలో.

చిక్కుకుపోతున్నాం
యాప్ వలలో
ఇవతలకు రాలేనంతగా

అప్పుడప్పుడైనా
సన్నిహితులను
కలవడానికీ
కబుర్లాడడానికీ
మనసారా నవ్వుకోవడానికీ
వీధులోకొద్దాం...

యాప్ లు రాకాసి గుప్పెట్లో నుంచి
ఇవతలకొచ్చి కాస్సేపైనా
నలుగురి మధ్యా
సరదా సరదాగా
గడుపుదాం

ఎప్పటికీ
ప్రేమతో - మీ
నీల రవీందర్ (సామాజికవేత్త)

# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

## -అప్పుడే ఏర్పాట్లు చేపట్టిన ఆర్టీసీ




హైదరాబాద్,డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్) :సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక బస్సులను నడుపనుంది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. గతేడాది సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించగా.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో 5,246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్‌బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను ఆర్టీసీ నియమించింది. అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమహేంద్రవరం, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా ఎ÷-లాన్ చేస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపింది. ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని వివరించింది. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ 040-69440000, 040-23450033 నంబర్లకు సంప్రదించాలని సూచించింది.

# కొత్త సంవత్సరం సమీపిస్తున్న వేళ

# ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడులు



కీవ్,డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్) ఉక్రెయిన్‌పై రష్యా దాడుల ఉధృతి కొనసాగుతోంది. కొత్త సంవత్సరం సమీపిస్తున్న వేళ ఉక్రెయిన్‌పై భారీస్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో రష్యా మరోసారి విరుచుకుపడింది. కీవ్‌తో పాటు మరికొన్ని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని రష్యా భారీగా క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో షోస్కా నగరానికి సమీపంలో ఉన్న పలు నివాస భవనాలు, పాఠశాలలు, వైద్యసదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. కాగా రష్యా దాడుల్లో తమ దేశంలోని దాదాపు సగం మౌలిక సదుపాయాలు నాశనమయినట్లు అధికారులు పేర్కొన్నారు. పలు పాశ్చాత్య మిత్రదేశాలు తమకు వాయు రక్షణ వ్యవస్థలను అందించాయని తెలిపారు. వాటి సహాయంతో రష్యా డ్రోన్లను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కాగా ఉక్రెయిన్ ప్రయోగించిన 68 డ్రోన్లను మంగళవారం తెల్లవారుజామున కూల్చివేసినట్లు రష్యా అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ శకలాలు చమురు డిపో భూభాగంలో పడడంతో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌లోని మౌలికసదుపాయాలపై భారీ దాడులు చేస్తోంది. క్రిస్మస్ పర్వదినాన కూడా ఉక్రెయిన్‌లోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని పుతిన్ సేనలు విరుచుకుపడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు.

# ప్రధాని మోడీ పేరు చెప్పి

# నిరుద్యోగులకు టోకరా

## -కిలాడీ జంటను అరెస్టు చేసిన పోలీసులు



న్యూఢిల్లీ, డిసెంబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్) నాయకులు తమకు తెలుసని, వారిని కలిపిస్తామని చెబుతూ అమాయక ప్రజల నుంచి డబ్బులు గుంజేవాళ్ల గురించి మనం చాలా సందర్భాల్లో విన్నాం. కానీ ఓ కిలాడీ జంట మాత్రం అంతకంటే హైప్రొఫైల్ మోసాలకు పాల్పడింది. ఏకంగా ప్రధాని నరేంద్రమోదీ పేరును అడ్డంపెట్టుకుని కోట్లు కొల్లగొట్టింది. ప్రధాని మోదీ కార్యదర్శి కుటుంబ సభ్యులమని నమ్మించి, కాంట్రాక్టుల పేరుతో అనేక మంది నుంచి కోట్లల్లో కమిషన్‌లు తీసుకుంది. చివరకు బండారం బయటపడటంతో కటకటాలపాలైంది. వివరాల్లోకి వెళ్తే.. ఒడిశాకు చెందిన 38 ఏళ్ల హన్సితా అభిలిప్సా , అనిల్ మొహంతి ఇద్దరూ భార్యాభర్తలు. వీరు భువనేశ్వర్‌లోని ఇన్ఫోసిటీ ప్రాంతంలో ఓ విలాసవంతమైన భవనం అద్దెకు తీసుకుని కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. అభిలిప్సా తాను ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాన కార్యదర్శి పీకే మిశ్రా కూతురునని చెప్పి పలువురిని పరిచయం చేసుకుంది. అందరినీ నమ్మించేందుకు అనేక మంది రాజకీయ ప్రముఖులతో కలిసి దిగిన ఫొటోలను కార్యాలయంలో పెట్టుకుంది. ఆమె భర్త మొహంతి కూడా తాను మిశ్రా అల్లుడినని పలువురిని నమ్మించాడు. ఈ విధంగా వారు ప్రభుత్వం నుంచి టెండర్లు ఇప్పిస్తామని, ఏవైనా పనులు కావాలన్నా చేసిపెడుతామని ప్రచారం చేసుకున్నారు. వారి మాటలు నమ్మిన వారి నుంచి కమిషన్‌ల పేరుతో కోట్ల రూపాయలు పిండుకున్నారు. అభిలిప్సా.. మై నింగ్, నిర్మాణం, వ్యాపార రంగాలకు చెందిన ధనవంతులను లక్ష్యంగా చేసుకుని వారితో పరిచయాలు పెంచుకుంది. వారి నుంచి కోట్లు వసూలు చేసింది. అయితే కమిషన్ ముట్టజెప్పినా కాంట్రాక్టులు ఇప్పించకపోవడంతో వారిపై ఈ నెల 26న ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దాంతో కిలాడీ జంట బాగోతం బయటపడింది. పోలీసులు ఆ జంటను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# బిజినెస్

## లక్షల కోట్లు పెరిగిన సంపద



మదుపరుల పంట పండింది. 2024లో దేశీయ ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెట్టిన వారి సంపద రూ.77.66 లక్షల కోట్ల మేర పెరిగింది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ దేశీయంగా అన్ని అనుకూల పవనాలు వీయడంతో మదుపరులు భారీ లాభాలను ఆర్జించారు.సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డీఏ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతోపాటు పలు రాష్ట్రాల్లో బీజేపీ జెండా ఎగురవేయడంతో సూచీలు కదంతొక్కాయి. దీంతో ఈ ఏడాది బీఎస్ఈ సెన్సెక్స్ ఎనిమిది శాతం మేర లాభపడింది. బుల్స్, బేర్స్ మధ్య జరిగిన యుద్ధంలో బుల్స్ విజయకేతనం ఎగురవేసింది. గడిచిన 12 నెలల్లో నాలుగు నెలలు స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోగా మిగతా ఎనిమిది నెలల్లో రికార్డు స్థాయికి ఎగబాకాయి. 2024లో సెన్సెక్స్ 5,898.75 పాయింట్లు లేదా 8.16 శాతం, నిఫ్టీ 1,913.4 పాయింట్లు లేదా 8.80 శాతం చొప్పున పెరిగాయి. దీంతో బీఎస్ఈలో లిట్కస్టెన కంపెనీల మార్కెట్ విలువ రూ.77,66,260.19 కోట్లు పెరిగి రూ.4,41,95,106.44 కోట్లు(5.16 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. ఈ ఏడాది ఏప్రిల్ 8న తొలిసారిగా బీఎస్ఈలో లిట్కస్టెన సంస్థల విలువ రూ.400 లక్షల కోట్లు దాటింది. క్రితం ఏడాది జూలైలో రూ.300 లక్షల కోట్లు అధిగమించింది.

# బంగారం ధగధగలు..

### 2024లో 23 శాతం రిటర్న్స్.. వెండిపై 28 శాతం లాభాలు..!

పండుగలు.. పబ్బాలు.. పెండ్లిండ్లు.. శుభకార్యాలకు భారతీయులు బంగారం కొనుగోలు చేయాలని తలపోస్తారు. దీంతోపాటు పెరిగిపోతున్న ద్రవ్యోల్బణం ప్రభావం నుంచి తప్పించుకునేందుకు ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామం బంగారం. భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక రంగంలో ఒడిదొడుకులు ఇలాగే కొనసాగడంతోపాటు అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం వంటి కారణాలతో 2025లో దేశీయ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.85 వేల నుంచి రూ.90 వేల వరకూ దూసుకెళ్తుందని



నిపుణులు అంచనా వేస్తున్నారు.

**23 శాతం పెరిగిన బంగారం ధరలు**

ప్రస్తుతం దేశ రాజధానిలో స్పాట్ మార్కెట్లో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.79,350 వద్ద పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో పది గ్రాముల బంగారం రూ.76,600 వద్ద ట్రేడయింది. 2024 జనవరి ఒకటో తేదీన తులం బంగారం ధర రూ.63,870 పలికింది. నాటి నుంచి ఇప్పటి వరకూ బంగారం ధర 23 శాతం పెరిగింది. అక్టోబర్ 30న తులం బంగారం ధర రూ.82,400లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లలో ఈ ఏడాది ప్రారంభంలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం 2062 డాలర్లు పలికితే.. అక్టోబర్ 31న 2790 డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. గ్లోబల్ మార్కెట్ ధరల ప్రకారం బంగారంపై 28 శాతం రిటర్న్స్ లభిస్తాయి

# కార్ల ధరలకు రెక్కలు

నూతన సంవత్సరంలో కార్లను కొనుగోలుచేయాలనుకునేవారికి ఆటోమొబైల్ సంస్థలు షాకిచ్చాయి. నిర్వహణ ఖర్చులతోపాటు ఉత్పత్తి వ్యయం పెరిగిందన్న సాకుతో వాహన సంస్థలు ధరలను 4 శాతం వరకు సవరిస్తున్నట్లు ఇదివరకే ప్రకటించాయి. ఈ కొత్త ధరలు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి. కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీతోపాటు జీప్, సిట్రాయిన్, స్కోడా, ఫోక్స్‌వ్యాగన్, హ్యుందాయ్, కియా, ఎంజీ, టాటాలతోపాటు లగ్జరీ కార్ల సంస్థలైన మెర్సిడెజ్ బెంజ్, బీఎండబ్ల్యూలు తమ వాహన ధరలను 4 శాతం వరకు సవరిస్తున్నట్లు ప్రకటించాయి కూడా. ఆయా మాడళ్ల ధరలు బట్టి ఒక్క శాతం నుంచి 4 శాతం వరకు ప్రియంకానున్నాయి.



# రోహిత్ శర్మ రిటైర్మెంట్ దిశగా అడుగులు

### సిడ్నీలో జరగనునుండే చివరి టెస్టే కానుందా? జాతీయ మీడియా అనేక కథనాలు

టెస్టుల్లో ఘోరంగా విఫలమవుతున్న టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ దిశగా అడుగులు వేస్తున్నాడు. జనవరి 3 నుంచి ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరగనున్న చివరి టెస్టే రోహిత్ కెరీర్‌లో చివరి టెస్టు కానుందని తెలుస్తోంది. ఈ మేరకు రోహిత్ నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. రోహిత్‌తో పాటు కోహ్లీ కూడా టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాలనే ఒత్తిడి పెరుగుతోంది. గత కొన్నాళ్లుగా టెస్టుల్లో పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో తీవ్రంగా నిరాశపర్చిన రోహిత్ శర్మ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లోనూ పేలవ ప్రదర్శన చేస్తున్నాడు. బ్యాటర్‌గా, కెప్టెన్‌గా విఫలమవుతున్న రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఈ మేరకు మెల్‌బోర్న్ టెస్టు ముగిసిన తర్వాత రోహిత్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగే ఐదో టెస్టు తర్వాత టెస్టు కెరీర్‌కు గుడ్ బై చెప్పాలని రోహిత్ డిసైడ్ అయినట్లు సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న బీసీసీఐ పెద్దలు, సెలక్టర్లు రోహిత్‌తో



మాట్లాడారని కానీ, రోహిత్ తన మనసు మార్చుకునే అవకాశం లేదని సమాచారం. ఒకవేళ అదృష్టం కలిసొచ్చి టీమ్ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరితే ఆ మ్యాచ్ వరకు నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలని సెలక్టర్లు రోహిత్‌ను ఒప్పించే అవకాశం ఉంది. భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించకపోతే సిడ్నీలో కంగారులతో జరిగే ఐదో టెస్టు రోహిత్‌కు కెరీర్‌లో చివరి టెస్టు కానుంది. సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టు కోసం పరుగులు సాధించలేకపోతున్నారని సునీల్ గావస్కర్ వంటి మాజీ క్రికెటర్లు ఇప్పటికే విమర్శలు గుప్పిస్తున్నారు. కెప్టెన్సీలో సైతం రోహిత్ తీసుకున్న నిర్ణయాలు జట్టుకు ప్రతికూలంగా మారుతున్నాయి. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలిటెస్టులో బుమ్రా నేతృత్వంలో విజయం సాధించిన టీమ్?ఇండియా, రోహిత్ నాయకత్వ బాధ్యతలు చేపట్టగానే తిరోగమనంలో పయనిస్తోంది. సిరీస్‌లో 1-2తో వెనకబడింది. ఆస్ట్రేలియాతో ఆడిన మూడు టెస్టుల్లో 6 ఇన్నింగ్స్‌లు ఆడిన రోహిత్ శర్మ కేవలం 31 పరుగులే చేశాడు. అదే సమయంలో బుమ్రా ఈ సిరీస్‌లో 30 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉండటం గమనార్హం. మెల్‌బోర్న్ టెస్టులో ఓడి టీమ్ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో భారత్ ఫైనల్‌కు చేరాలంటే ఎంతో అదృష్టం కలిసి రావాలి. టీమ్ఇండియా ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో ఉండాలంటే ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరిగే చివరి టెస్టులో తప్పక గెలవాలి. ఓడినా లేదా డ్రా చేసుకున్నా భారత్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. సిడ్నీ టెస్టులో గెలిచినా భారత్ ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాలి. జనవరి ఆఖరిలో ఆస్ట్రేలియా, శ్రీలంక మధ్య రెండు టెస్టుల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌ను శ్రీలంక 2-0తో కైవసం చేసుకుంటేనే భారత్ ఫైనల్‌కు చేరుతుంది.ఒక వేళ భారత్, ఆసీస్ మధ్య చివరి టెస్టు డ్రాగా ముగిసి శ్రీలంక 2-0తో కంగారులపై గెలిస్తే లంకేయులు తుది పోరుకు అర్హత సాధిస్తారు. భారత్‌తో ఒక టెస్టు, శ్రీలంకతో రెండు టెస్టులు ఆడాల్సి ఉన్న ఆస్ట్రేలియా ఈ మూడింటిలో ఒక్కటి గెలిచినా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకుంటుంది.ఇప్పటికే దక్షిణాఫ్రియా జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకుంది. జనవరి 3 నుంచి ఆసీస్, భారత్ మధ్య ఐదో టెస్టు ప్రారంభం కానుంది.

# హ్యాట్రిక్ సెంచరీలతో చెలరేగిన మయాంక్ అగర్వాల్

విజయ్ హజారే టోర్నీలో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ జోరు కొనసాగుతోంది. పంజాబ్, అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధించిన మయాంక్ ఇప్పుడు మూడో సెంచరీని నమోదు చేశాడు. హైదరాబాద్‌తో అహ్మదాబాద్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక ఓపెనర్‌గా మైదానంలోకి వచ్చిన మయాంక్ అగర్వాల్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఆరంభం నుంచే తన భీకర



బ్యాటింగ్‌తో దృష్టిని ఆకర్షించిన వెటరన్ ఆటగాడు 112 బంతుల్లో 2 సిక్సర్లు, 15 ఫోర్లతో 124 పరుగులు చేశాడు. దీంతో ప్రస్తుత విజయ్ హజారే టోర్నీలో వరుసగా మూడు సెంచరీలు బాదిన హీరో అయ్యాడు. అంతకుముందు పంజాబ్‌పై 127 బంతుల్లో 139 పరుగులు చేశాడు. అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 45 బంతుల్లో అజేయంగా 100 పరుగులు చేశాడు. ఇప్పుడు మూరంకి కూడా హైదరాబాద్ పై టోటల్ కలెక్ట్ చేసింది.

# స్పోర్ట్స్

## రెండో టీ20 మ్యాచ్ లో శ్రీలంకపై న్యూజిలాండ్ విజయం

### -45 పరుగుల తేడాతో శ్రీలంక చిత్తు



శ్రీలంకతో జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లో న్యూజిలాండ్ 2-0తో సిరీస్ ను కైవసం చేసుకుంది. సోమవారం జరిగిన రెండో టీ20 మ్యాచ్ లో శ్రీలకంపై న్యూజిలాండ్ 45 పరుగుల తేడాతో విజయం సాధించింది. బే ఓవల్ లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్ దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 186 పరుగులు చేసింది. కివీస్ బ్యాటర్లలో మార్క్ చాప్‌మన్ 29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 42 పరుగులు చేశాడు. ఓపెనర్ రాబిన్ సన్ 34 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్ లతో 41 పరుగులు చేశాడు. చివరల్లో వికెట్ కీపర్ మిచెల్ హెూ ధాటిగా ఆడాడు. 19 బంతుల్లో 41 పరుగులు చేసిన నాటౌట్ గా నిలిచాడు. 4 ఫోర్లు 2 సిక్స్ లో కొట్టాడు. ఫిలిప్స్ 23 పరుగులు చేయగా.. మిచెల్ 18 పరుగులు చేశాడు. లంక బౌలర్లలో హసరంగ 2 వికెట్లు పడగొట్టగా.. తుషర, పతిరన ఒక్కో వికెట్ తీశారు. 187 పరుగులు విజయలక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 19.1 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌట్ అయింది. మొదటగా లంక బ్యాటర్లు ధాటిగా ఆడారు. ఆ తర్వాత క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో ఓటమి పాలయ్యారు. కుశాల్ పెరారే 35 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్ లతో 48 పరుగులు చేశాడు. నిస్సాంక 28 బంతుల్లో 3 ఫోర్లు 2 సిక్స్ లతో 37 పరుగులు చేశాడు. అసలంక 27 పరుగులు చేయగా.. మిగతా వారంతా తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. కివీస్ బౌలర్లలో జాకాబ్ డుఫ్పీ 4 వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ, మిచెల్ సాంట్నర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. బ్రాస్ వెల్, ఫ్లాక్స్ ఒక్కో వికెట్ తీశారు. మూడో టీ20 జనవరి 2న జరగనుంది. మొదటి టీ20లో కూడా శ్రీలంక ఓడిపోయింది. మొదటి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 8 వికెట్లకు 172 పరుగులు చేసింది. డారిల్ మిచెల్ 62, బ్రాస్ వెల్ 59 పరుగులు చేశారు. శ్రీలంక 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. నిస్సాంక 90 పరుగులు చేశాడు. అయినా జట్టును గెలిపించలేకపోయాడు.